This Question Paper contains 4 Printed Pages.

**19T(A)**

# GENERAL SCIENCE, Paper - I

***(Physical Science)***

*(Telugu version)*

**Parts A and B**

**Time : 2 hrs. 45 min.]** **[Maximum Marks : 40**

**సూచనలు :**

1. మీకు ఇవ్వబడిన 2 గం॥ 45 ని॥ల సమయంలో 15 ని॥ సమయం ప్రశ్నపత్రాన్ని చదివి అవగాహన చేసుకోవడానికి కేటాయించబడినది.
2. మీకు ఇచ్చిన జవాబు పత్రంలో **Part - A** కు చెందిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
3. **Part - B** కు చెందిన ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్నపత్రంలో సూచించిన స్థలంలో రాసి **Part - A** కు చెందిన జవాబు పత్రానికి జతపరచండి.
4. **Part - A** లో మూడు సెక్షన్లు I, II, III ఉన్నాయి.
5. సెక్షన్ – III లో ప్రతి ప్రశ్నకు అంతర్గత వెసులుబాటు కలదు.

---

## Part - A

***Time : 2 hours*** ***Marks : 35***

### SECTION - I

*7×1=7*

**సూచనలు :** 1. **అన్ని** ప్రశ్నలకు సమాధానములు రాయవలెను.

2. ప్రతి ప్రశ్నకు **1** మార్కు కేటాయించబడినది.

3. సమాధానాలు 1 నుండి 2 వాక్యాలలో రాయవలెను.

1. నిత్య జీవితంలో ఇథనాల్ ఉపయోగాలు రెండింటిని రాయండి.
2. బ్యాటరి, ఓల్ట్ మీటర్, ఆమ్మీటర్, నిరోధము మరియు వాహక తీగలను ఉపయోగించి విద్యుత్ వలయాన్ని గీయండి.
3. ఒక ఇనుప ముక్కను ఘనరూపంలో ఉన్న $CuSO_4$ స్ఫటికాలలో వేసిన ఏదైనా చర్య జరుగుతుందా? కారణం ఊహించండి.
4. ఇనుముతో తయారైన వస్తువులు క్షయం చెందకుండా ఉండడానికి ఎలాంటి చర్యలను తీసుకుంటారో రాయండి.

5. $n = 3$ అయినపుడు కర్పరంలో ఉండే ఆర్బిటాళ్ళను తెల్పి, ఆ కర్పరంలో ఉండే గరిష్ఠ ఎలక్ట్రాన్‌ల సంఖ్యను రాయండి.

6. ఒక వ్యక్తి దూరంగా ఉన్న వస్తువులను చూడలేక పోతున్నాడు. ఆ వ్యక్తికి గల దృష్టి లోపాన్ని కిరణచిత్రం ద్వారా చూపండి.

7. A, B లు రెండు మూలకాలు, వాటి సంయోగ పదార్థం $A_2B$ అయిన A, B ల వేలన్సీలు ఏమై ఉండవచ్చునో తెల్పండి.

## SECTION - II

*6×2=12*

**సూచనలు :** 1. **అన్ని** ప్రశ్నలకు సమాధానములు రాయవలెను.

2. ప్రతి ప్రశ్నకు **2** మార్కులు.

3. సమాధానాలు 4 నుండి 5 వాక్యాలలో రాయవలెను.

8. పుటాకార దర్పణం వలన ఏర్పడిన ప్రతిబింబ ఆవర్ధనం –1. ఈ సమాచారం నుండి ప్రతిబింబ లక్షణాలను నాల్గింటిని రాయండి.

9. "ఎలక్ట్రాన్ '$3p$' ఆర్బిటాల్ నిండిన తర్వాత '$3d$' లోకి కాకుండా '$4s$' లోకి వెళ్తుంది." దీనికి గల కారణం వివరించండి.

10. కింది కిరణ చిత్రాన్ని పూర్తి చేయండి.




11. ఒక కుంభాకార కటక పదార్థం యొక్క వక్రీభవన గుణకం 1.46. బెంజీన్ వక్రీభవన గుణకం 1.5, నీటి వక్రీభవన గుణకం 1 అయిన పై కటకాన్ని నీరు, బెంజీన్‌లలో ఉంచినపుడు ఆ కటకం ఎలా ప్రవర్తిస్తుందో ఊహించండి.

12. అంటాసిడ్ ఎందుకు ఉపయోగిస్తారో తెల్పి, దాని స్వభావమును రాయండి.

13. CaO ను నీటిలో కరిగించిన ఏర్పడు పదార్థం ఏది? దాని స్వభావాన్ని ఎలా నిర్ధారిస్తారు?

## SECTION - III

*4×4=16*

**సూచనలు :**

1. **అన్ని** ప్రశ్నలకు సమాధానాలు రాయవలెను.
2. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు.
3. ప్రతి ప్రశ్నకు అంతర్గత వెసులుబాటు కలదు.
4. సమాధానాలు 8 నుండి 10 వాక్యాలలో రాయవలెను.

**14.** వేలన్సీ బంధ సిద్ధాంతం ద్వారా $BF_3$ అణువు ఏర్పడు విధానాన్ని వివరించండి.

**(లేదా)**

కార్బన్ యొక్క అణుసాదృశ్యం మరియు కాటనేషన్ ధర్మాలను వివరించండి.

**15.** హైడ్రోక్లోరికామ్లంతో $NaHCO_3$ చర్య వలన $CO_2$ విడుదల అగునని చూపు ప్రయోగానికి కావలసిన పరికరాల జాబితాను రాసి, ప్రయోగ విధానమును వివరించండి.

**(లేదా)**

కాంతి పరిక్షేపణమును ప్రయోగపూర్వకంగా చూపుటకు కావలసిన పరికరాలు, రసాయనాల జాబితాను రాసి, ప్రయోగ విధానాన్ని వివరించండి.

**16.**

| గ్రూపులు / పీరియడ్‌లు | మూలకాల పేర్లు (పరమాణు సంఖ్యలు) | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | IA | IIA | IIIA | IVA | VA | VIA | VIIA | VIIIA |
| II | Li (3) | Be (4) | B (5) | C (6) | N (7) | O (8) | F (9) | Ne (10) |
| III | Na (11) | Mg (12) | Al (13) | Si (14) | P (15) | S (16) | Cl (17) | Ar (18) |
| IV | K (19) | Ca (20) | Ga (21) | Ge (32) | As (33) | Se (34) | Br (35) | Kr (36) |

పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

*(i)* పై మూలకాలలో పరమాణు పరిమాణం అత్యధికంగా గల మూలకం ఏది?

*(ii)* అయానిక బంధం ఏర్పరచగల ఏవేని రెండు మూలకాల జతలను రాయండి.

(iii) వేలన్సీ 2 గా గల రెండు మూలకాల పేర్లు రాయండి.

(iv) $1s^2\ 2s^2\ 2p^4$ ఎలక్ట్రాన్ విన్యాసం గల మూలకం ఏది?

**(లేదా)**




పై పటమును పరిశీలించి క్రింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

(1) పై పట సమాచారము ఏ సాధనము పని తీరును తెలియజేస్తుంది?

(2) అయస్కాంత క్షేత్రంలో AB మరియు CD లు చేసే కోణం?

(3) AB మరియు CD భుజాలపై పనిచేసే అయస్కాంత బల దిశ ఏ విధంగా ఉంటుంది?

(4) దీర్ఘ చతురస్రాకార తీగచుట్టపై పనిచేసే ఫలిత బలం ఎంత?

17. 25 సెం.మీ. నాభ్యంతరము గల కుంభాకార కటకం ప్రధానాక్షంపై 50 సెం.మీ. మరియు 75 సెం.మీ. దూరంలో వస్తువును ఉంచినపుడు ఏర్పడే ప్రతిబింబ లక్షణాలను రాయండి.

**(లేదా)**

60 V బ్యాటరీని మూడు నిరోధాలు $R_1 = 10\ \Omega$ , $R_2 = 20\ \Omega$ మరియు $R_3 = X\ \Omega$ లను వలయంలో శ్రేణిలో కలిపారు. వలయంలో 1 ఆంపియర్ విద్యుత్ ప్రవహిస్తున్నప్పుడు కిర్కాఫ్ లూప్ నియమాన్ని ఉపయోగించి $R_3$ యొక్క నిరోధంను కనుగొనుము.